క్లుప్తంగా

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

రామసముద్రం: రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు ప్రిన్సిపాల్ మురళిధర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఐ చంద్రశేఖర్ హాజరైయ్యారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు , మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుకోవాల్సిన వయసులో వాటికి అలవాటి పడితే వారి పట్ల చిన్నచూపు చూడటం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ చంద్రరాజు, మోహన్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎస్టీయూ నూతన కార్యవర్గం


చంద్రశేఖర్


గోపాల్‌నాయక్

మదనపల్లె సిటీ: మదనపల్లె మండల ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల మ. ధుసూదన్, రాష్ట్ర కార్యదర్శి రమణ తెలిపారు. నూతన కార్యవర్గ ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులుగా చలపతి, ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌నాయక్, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైవారు మాట్లాడుతూ ఉపాధ్యాయల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు సమావేశంలో ఎస్టీయూ నాయకులు గిరిధర్‌నాయక్, నరసింహులు, చలపతి, ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి


లక్కీడ్రా తీస్తున్న డీఎం ఆర్‌సీ నిరంజన్

మదనపల్లె సిటీ: సుక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ అన్నారు. బుధవారం స్థానిక డిపో కార్యాలయంలో గాలివీడు రూట్‌లో ప్రయాణించిన ప్రయాణికుల టిక్కెట్లను గిఫ్ట్ స్కీం ద్వారా లక్కీడ్రా తీశారు. ఇందులో ప్రథమ విజేతగా సురేష్‌బాబు, ద్వితీయ విజేత వి.ఎం.వరలక్ష్మి, తృతీయ విజేతగా ప్రసాద్‌లు బహుమతులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. వీరు డిపో కార్యాలయంకు వచ్చి బహుమతులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

బి.కొత్తకోట: మండలంలోని ఓ ఇంటిలో కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్ దాడులు నిర్వహించారు. బుధవారం బి.కొత్తకోట సమీపంలోని డేగానిపల్లెలో అదెమ్మ(70) అనే మహిళ రెండు బాక్సుల కర్ణాటక మద్యం నిల్వ ఉంచుకుని ఉండగా దాడుల్లో స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు ప్రశాంత్ తెలిపారు.

జగనన్న ఆరోగ్యసురక్షను సద్వినియోగం చేసుకోవాలి

రామసముద్రం: మండలంలో ఈనెల 5వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు రెండవ విడత నిర్వహించే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నారాయణస్వామి , ఈవోపీఆర్‌డి సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షా ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందన్నారు. అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు , సచివాలయ సిబ్బంది, వలంటీర్లు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

జగనన్న మాటకు విశ్వసనీయత

- పింఛన్ లబ్ధిదారుల జీవితంలో వెలుగు
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న ఏకైక సీఎం
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి





కురబలకోట: అంగళ్లు సభలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి. కేవీపల్లె : పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కురబలకోట: వైఎస్ జగన్ అంటేనే విశ్వసనీయత. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తం పెంచి లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపడం సీఎం జగన్ విశ్వసనీయతను చాటుతోంది. దేశంలోనే పింఛన్‌దారుల ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపజేసిన ఏకైక సీఎం సీఎం జగనేనని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కొనియాడారు. పెంచిన పింఛన్ సొమ్మును కురబలకోట మండలంలోని అంగళ్లులో కొత్త సంవత్సర కానుకగా బుధవారం రూ.3 వేలు చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 6637 మందికి పింఛన్లు వస్తున్నాయన్నారు. ప్రతి నెలా ఠంచనుగా ఒకటో తారీఖునే పింఛన్ సొమ్ము అందుతోందన్నారు. ఒకరి దయా దాక్షిణ్యాలపై ఆధారపడకుండా పింఛన్ సొమ్ము ఆత్మ గౌరవాన్ని ఇస్తుందన్నారు. కుటుంబంలో విలువను కూడా పెంచుతుందన్నారు. అంతేకాదు ఆసరాతో పాటు ధీమా ధైర్యాన్ని ఇస్తుందన్నారు. దేశంలో మరే రాష్ట్రం కూడా ఇంత ఉదారంగా పింఛన్లు ఇవ్వడంలేదన్నారు. ఎవరికి ఏం కావాలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ముందు చూపుతో జగన్ వ్యవహరిస్తున్నారన్నారు. దేశంలోనేఅత్యధిక సంక్షేమ పథకాలు ఇస్తున్న సీఎం కూడా జగనేనన్నారు. ఇవన్నీ గుర్తుంచుకుని రానున్న ఎన్నికల్లో మరో సారి సీఎంగా వైఎస్ జగన్‌ను ఆదరించాలని కోరారు. ఓటు ద్వారా ప్రేమాభిమానాలు, కృతజ్ఞత చాటాలన్నారు. ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్, జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి.దస్తగిరి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, అంగళ్లు సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, డీఆర్. ఉమాపతిరెడ్డి, ఎన్వీ రమణారెడ్డి, కోళ్ల వాసుదేవరెడ్డి, భూదేవి, ఆర్కే కృష్ణారెడ్డి, ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, ఫజరుల్లా, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, శేషగిరి కుమార్, యాసాన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


అంగళ్లు సభకు హాజరైన లబ్ధిదారులు, కార్యకర్తలు

జగన్న పాలనలో వర్గాలకతీతంగా పింఛన్ల పంపిణీ

కేవీపల్లె : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వర్గాలకతీతంగా పింఛన్ల పంపిణీ జరుగుతోందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కొత్తగా మంజూరైన 118 పింఛన్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో కొత్తగా పింఛన్లు మంజూరు కావాలంటే పింఛన్‌దారులు ఎవరైనా చనిపోతే వారి స్థానంలో మాత్రమే కొత్తవారిని చేర్చేవారని తెలిపారు. అదికూడా జన్మభూమి కమిటీ సభ్యులను, టీడీపీ నాయకులు ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వర్గాలకు, కులాలకు, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఫించన్ల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. గ్రామ వలంటీర్ ద్వారా సులభతరంగా దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. అనంతరం కొత్త పింఛన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, నాయకులు వెంకటరమణారెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, జయరామచంద్రయ్య, వెంకటసిద్ధులు, సి.కె. యర్రమరెడ్డి, దినేష్ రెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, సైపుల్లాఖాన్, శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్‌లు ఆనంద్‌రెడ్డి, నాగలక్ష్మీ, రాంప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

పీలేరు : రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ ప్రక్రియ పండుగలా సాగుతోందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొత్తగా మంజూరైన181 పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేయడం మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, సర్పంచ్ జీనత్ షఫీ, మహితా ఆనంద్, నాగరాజమ్మ, హబీబ్ బాషా, షాజహాన్, హరిత, జగన్‌మోహన్‌రెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పండుగ

తంబళ్లపల్లె: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెంచిన రూ.3వేల పెన్షన్ పంపిణీ కార్యక్రమం బుధవారం ఒక పండుగలా సాగింది. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయమ్మ, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా జగన్‌మోహన్‌రడ్డి పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు పెన్షన్‌పెంచడం దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సందప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, సింగిల్‌విండో ఛైర్మన్ భార్గవరెడ్డి, మల్లయ్యకొండ ఛైర్మన్‌మల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, వైస్ ఎంపీపీ కరీమ్, నాయకులు కోటిరెడ్డి, శివారెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


తంబళ్లపల్లె: పెన్షన్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

మిట్స్ విద్యార్థులకు జిందాల్ స్కాలర్ షిప్పులు

కురబలకోట: మదనపల్లె దగ్గర అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థులు 32 మందికి జిందాల్ స్కాలర్‌షిప్పులు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ బుధవారం తెలిపారు. మెరిట్ ఆధారంగా గరిష్ఠంగా రూ.33 వేల నుంచి కనిష్ఠంగా రూ. 10 వేల చొప్పున ఈ స్కాలర్‌షిప్పులు వచ్చినట్లు తెలిపారు.

ట్రాన్స్‌కో ఏడీఈగా జీవన్‌రెడ్డి


ఏఈడీకి అభినందనలు తెలియజేస్తున్న ఓసీ అసోసియేషన్ నాయకులు

మదనపల్లె సిటీ: విద్యుత్‌శాఖ తిరుపతి సౌత్‌సెక్షన్‌లో జీవన్‌రెడ్డి ఏఈగా పని చేస్తూ పదోన్నతిపై మదనపల్లె సబ్ డివిజన్ ఏడీఈగా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై ఏడీఈగా బాధ్యతలు చేపట్టి జీవన్‌రెడ్డిని ఓసీ అసోసియేషన్ చిత్తూరు, తిరుపతి,మదనపల్లె డివిజన్ల నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, శేషాద్రిరెడ్డి, వివేకానందరెడ్డి, శేషాద్రినాగరాజు, రామలింగారెడ్డి, శ్రీనివాసు, రామకృష్ణమరాజు, మోహన్‌రెడ్డి, కృష్ణమూర్తి, టీ.అర్జున, మురళి,పర్వతాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలి

పెద్దమండ్యం: పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదని జిల్ల కామన్‌బోర్డ్ పరీక్ష విభాగం సెక్రటరీ నాగమునిరెడ్డి అన్నారు. పెద్దమండ్యం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విజయస్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ఏకాగ్రతతో రాయాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులను సాధించాలని కోరారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్ట్‌లో అర్థం కాని వాటిపై సంబంధిత ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.

మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

- జగనన్న ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత
- మేదరవీధి, నిమ్మనపల్లె రోడ్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ప్రారంభం
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్(ఎన్.యు.హెచ్.ఎం) 2020–21 కింద రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో పట్టణంలోని మేదరవీధి, నిమ్మనపల్లె రోడ్‌కు సంబంధించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను బుధవారం ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాలకు సంబంధించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరచడమే కాకుండా ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. పెరిగిన పట్టణ జనాభా, వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్మించి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమ్మచెరువుమిట్ట, దొంతిలేఅవుట్, మేదరవీధి వెటర్నరీ హాస్పిటల్, నిమ్మనపల్లె రోడ్డులో మొత్తం నాలుగు ప్రాంతాల్లో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణాలకు చర్యలు తీసుకున్నామన్నారు. ఒకో సెంటర్ భవన నిర్మాణానికి రూ.1.50 కోట్లు నిధులు ఖర్చుచేసి, కార్పొరేట్ ఆస్పత్రి స్థాయిలో అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరోగ్యవరం వద్ద రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణపనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి మెడికల్ కళాశాలను ప్రారంభించే దిశగా భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీ, కౌన్సిలర్లు ఎస్.షర్మిలాఖాను, ఫర్జానారఫీ, రేణుక, ఈశ్వర్ నాయక్, మేస్త్రీశ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరురఫీ, షరీఫ్, పసుపురవి, చందూరెడ్డి, వినుతాభాయి, జేసీఎస్ కన్వీనర్ బావాజీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.


పట్టణ ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవ అనంతరం నాయకులతో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ఆరోగ్యసురక్షతో అందరికీ ఆరోగ్యం

మదనపల్లె : అందరికీ ఆరోగ్యం.. ఇదే ప్రభుత్వ ధ్యేయం. ప్రజల ముంగిటకే ఆరోగ్యసేవలు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండోవిడతలో భాగంగా పట్టణంలోని 1, 4 వార్డులు అమ్మచెరువు మిట్ట, రామారావుకాలనీ సచివాలయాల పరిధిలో బుధవారం హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో వైద్యం అందక పేదలు చనిపోతున్న పలు సంఘటనలు చూసి తన తండ్రి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించారన్నారు. ప్రస్తుతం ప్రతి పేదవాడు రూ.25లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఉచిత వైద్యం పొందే అవకాశం ఉందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత విజయవంతం కావడం, ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో.. రెండో విడతను ప్రారంభించారన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే, కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని నమ్మి ప్రజావైద్యానికి సీఎం లక్షల కోట్లు ఖర్చుచేస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు మేలు చేయాలని తపించే వ్యక్తి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, ఎన్నికల ముందు ప్రతిపక్షాలు చెప్పే మాయ మాటలు నమ్మి మోస పోకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీ మాట్లాడుతూ... సాధారణ జబ్బులతో పాటు దీర్ఘకాలిక జబ్బులైన మధుమేహం, రక్తపోటు, కేన్సర్, మూర్ఛవ్యాధులు, గుండెజబ్బులు తదితర వాటికి పెద్దాసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో పసుపు కుంకుమ, సారెను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, వైస్‌ఛైర్మన్ నూర్‌ఆజం, కౌన్సి లర్లు, జేసీఎస్ కన్వీనరు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, బోర్‌వెల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.500 కోట్లతో ప్రతిపల్లెకు తారురోడ్లు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట: 2019 ఎన్నికల వరకూ ఒక పల్లెకు తారురోడ్డు వేయించుకోవాలంటే ఆ పల్లె ప్రజలు పడిన కష్టాలు అన్నిఇన్నికావు. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రతిపల్లెకు తారురోడ్ల నిర్మాణాలు పూర్తి చేశామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గోళ్లపల్లె, తుమ్మనంగుట్ట, బండారువారిపల్లె గ్రామపంచాయతీల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను పలుకరించారు. ప్రభుత్వం ద్వారా అందిన పథకాల గురించి లబ్ధిదారులే ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ పొందలేదని మహిళలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా వైఎస్ జగన్ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మట్టిరోడ్లు కనిపించకూడదన్న లక్ష్యంతో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా నియోజకవర్గంలో రూ.388.03 కోట్లతో 665.145 కిలోమీటర్ల మేర ఉన్న 355 మట్టిరోడ్లను తారురోడ్డుగా నిర్మించినట్టు చెప్పారు. బి.కొత్తకోటలో రూ.72.20 కోట్లతో 117.745 కిలోమీటర్లు, కురబలకోటలో రూ.71.80 కోట్లతో 117.75 కిలోమీటర్లు, ములకలచెరువులో రూ.47.95 కోట్లతో 89.93 కిలోమీటర్లు, పెద్దతిప్పసముద్రంలో రూ.59.26 కోట్లతో 113.16 కిలోమీటర్లు, పెద్దమండ్యంలో రూ.65.36 కోట్లతో 120.18 కిలోమీటర్లు, తంబళ్లపల్లెలో రూ.71.44కోట్లతో 107.38 కిలోమీటర్ల తారురోడ్లు మంజూరవగా పనులు చేసామన్నారు. ఆర్‌అండ్‌బీ ద్వారా రూ.113 కోట్లతో తారురోడ్లు వేయించినట్టు చెప్పారు. అలాగే పల్లెలో సిమెంటురోడ్లకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.


బి.కొత్తకోట: వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

ఆటల పోటీలు ప్రారంభం :

గోళ్లపల్లె పంచాయతీ చీకుచెట్టుపల్లెలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన క్రీడలతో మానసిక ఉల్లాసమే కాకుండా ప్రాంతాల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకుంటుదన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు పుష్పలత, సాంబశివ, రుక్మిణీ, ఎంపీటీసీలు విమలమ్మ, రమాదేవి, డీఈ శ్రీహరిరావు, జేసీఎస్ మండల కన్వీనర్ నేర్లేళ్ల రెడ్డిహరి, ఆర్‌బీకే ఛైర్మన్ అనిత, కోఆప్షన్ సభ్యులు నాసీర్‌వలీ, సింగిల్‌విండో మాజీ ఛైర్మన్ మిషన్ రామిరెడ్డి, మాజీ సర్పంచు ఉదయారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

బి.కొత్తకోట: కేంద్రప్రభుత్వం స్వామినాథన్ సిఫార్సులు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నారాయణ అన్నారు. రాజమండ్రిలో ఈనెల 8, 9, 10 తేదిల్లో జరిగే కిసాన్ మహాసభల పోస్టర్లను బుధవారం బి.కొత్తకోటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో స్వామినాధన్ సిఫార్సులను ఆమలు చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ మాట తప్పిందన్నారు. రైతు ప్రయోజనాలను కాపాడటంలో కేంద్రం విఫలమైమందన్నారు. నిరుపేద వ్యవసాయ కూలీలకు భూములు పంచాలని డిమాండ్ చేశారు. నకిలీ పురుగుల మందు, ఎరువుల విక్రయాలను అరికట్టాలని కోరారు. మాహసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి, రఘునాథ్, చిన్న రెడ్డెప్ప, అష్రఫ్‌లీ, తంబయ్యశెట్టి, ఖాదర్‌బాషా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేలమల్లేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి కృషి

నిమ్మనపల్లె : స్వయంభు శ్రీ యోగనేలమల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, సహాయసహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. బుధవారం శ్రీనేలమల్లేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.ఎస్.మురళి, ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సదాశివరెడ్డి, ఆలయ పునర్నిర్మాణ పనుల పర్యవేక్షకులు గారబురుజు రమణారెడ్డి, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యఅతిథులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిమ్మనపల్లె మండల ప్రజల కోరిక మేరకు శ్రీ నేలమల్లేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహాయసహకారాలతో మొదటివిడతలో ప్రభుత్వం గర్భాలయ నిర్మాణపనులకు కోటిరూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలిన నిధులను సైతం త్వరలోనే మంజూరయ్యేలా కృషిచేస్తామన్నారు. అనంతరం ఆలయ ఈఓ మంజుల, పర్యవేక్షకులు రమణారెడ్డి మాట్లాడుతూ... వచ్చే ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నిసార్‌అహ్మద్, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, శంకర, గంగాధర, రవి, రవీంద్ర, నారాయణ, ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, శంకరశర్మ, నాగరాజ, తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శేషగిరిరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సదాశివరెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తొలితరం ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే

వాల్మీకిపురం: భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, తొలి మహిళా ఉద్యమకారిణి, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక తరిగొండ రోడ్డులోని మైనార్టీ గురుకుల బాలికల కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమామంజుల, అధ్యాపకులు మంజుల, సుధారాణి పాల్గొన్నారు.

బి.కొత్తకోట: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బాస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘసంస్కర్తగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అలాగే స్థానిక జెడ్పీబాలికల హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పెద్దతిప్పసముద్రం: సామాజికఉద్యమకారిణిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని ఎంఈఓ నారాయణ, హెచ్ఎం అపర్ణాదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమారి అన్నారు. బుధవారం స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్‌లో సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు.

మదనపల్లె : భారతదేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చదువుల తల్లి అంటూ పలువురు కొనియాడారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని విద్యాసంస్థల్లో, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. బహుజన్‌సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెలగౌతమ్ ఆధ్వర్యంలో , మదనపల్లె మహిళావింగ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. బిసెంట్ థియోసఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(బీటీ కాలేజ్)లో ఉమెన్ ఎంపవర్‌మెంట్‌సెల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌లు డాక్టర్.శైలజ, గన్నవరం శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్.జి.ఆనందరెడ్డి అధ్యక్షతన జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు.

పీలేరు రూరల్ : వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో పీలేరులో, మాలమహానాడు ఆధ్వర్యంలో అగ్రహారం ఎస్టీ కాలనీలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు.

